## మూడో రోజు 371 మంది అర్హత..

**ఎస్సై, పోలీస్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలకు 940మంది హాజరు**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :** పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి మహబూబ్‌నగర్ స్టేడియం గ్రౌండ్‌లో బుధవారం నుంచి దేహదారుఢ్య పరీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం 1121మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా 940 మాత్రమే హాజరయ్యారు. అభ్యర్థులకు నిర్వహించిన పరీక్షల్లో 371 మంది ఈవెంట్స్ పూర్తి చేసి తర్వాత పరీక్షకు అర్హత సాధించారు. దేహదారుఢ్య పరీక్ష సాఫీగా సాగేందుకు ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ యోగేష్ గౌతమ్, ఎస్పీ కే నరసింహ ప్రత్యేకంగా పర్యవేక్షించారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం డీపీవో, సిబ్బంది ఇతర అధికారులు ఆయా ఈవెంట్ల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు.ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎస్పీ అభ్యర్థులకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.



రన్నింగ్,లాంగ్ జంప్, హైట్ ఈవెంట్స్‌లో పాల్గొన్న అభ్యర్థులు

## తొలిమెట్టు పర్యవేక్షణపై జిల్లాలో కొనసాగుతున్న రాష్ట్ర బృందం పర్యటన...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మెరుగైన విద్యను అందించాలనే సంకల్పంతో తొలిమెట్టు కార్యక్రమాన్ని చేపట్టింది. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించుట, పరికరాలతో విద్యార్థులకు బోధనను సులభతరం చేయాలని తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రారంభించారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ డివిజన్‌లోని పలు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు అమలు తీరును, 10వ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయడం, ప్రత్యేక తరగతుల నిర్వహణ, ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులకు స్నాక్స్ అందించడం, 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించడం లాంటి అంశాలను పరిశీలించి తగిన సలహాలు, సూచనలు అందించిన రాష్ట్ర పరిశీలన బృందం సభ్యులు సతీష్, రవిప్రకాష్, మానిటరింగ్ అధికారి వెంకటయ్య, మండల ఎఫ్ఎల్ఎన్ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..!

**- డీసీసీ అధ్యక్షుడు జజి మధుసూదన్‌రెడ్డి : హాత్ సే హాత్ జోడో యాత్ర**


**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, ఏర్పడిన 10రోజుల్లోనే రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ , రూ.500కే సిలిండర్ అందజేస్తామని మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి అన్నారు. భూత్పూర్ మండలంలోని పాత మొల్గర గ్రామంలో ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు హాత్ సే హాత్ జోడో యాత్రలో జిఎంఆర్ పాల్గొన్నారు. రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ప్రజల ఇబ్బందులను తెలుసుకుంటూ ముందుకుసాగారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు మాట్లాడుతూ ధరలు పెంచి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిఎంఆర్ మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇండ్లు, రుణమాఫీ చేస్తామని మోసం చేసిన బీఆర్ఎస్‌కు, నిత్యావసర వస్తువుల ధరలు పెంచిన బీజేపీకి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొండ ప్రశాంత్‌రెడ్డి, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాధిక్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వసంత, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు సిరాజ్ ఖాద్రి,కొండా జగదీశ్వర్, వెంకటనర్సింహారెడ్డి, కేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హర్యానాయక్ పాల్గొన్నారు.



గ్రామంలో పర్యటిస్తున్న జి మధుసూదన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట





# వ్యవసాయరంగంతోనే.. మెరుగైన అభివృద్ధి..!

- రాబోయే తరాలకు సాగునీరు శాశ్వతం
- పట్టణాల నుండి పల్లెలకు వలసలు పెరిగాయి
- కేసులతోనే పాలమూరు, రంగారెడ్డి ఆలస్యం
- భూగోళంలోనే కెసిఆర్ లాంటి నాయకుడు లేరు
- సాగునీటి వంతెన వద్ద సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మండల పరిధిలోని షాపూర్, మానాజిపేట, మల్కాపూర్, ఉప్పరపల్లి గ్రామాలతో పాటు దేవరకద్ర నియోజకవర్గంలోని బీడు పొలాలను తడపడానికి కెఎల్ఐ కాల్వ ద్వారా ఘనపురం బ్రాంచ్ కెనాల్‌లో భాగంగా సాగునీరు రెండు గుట్టల మధ్య నూతనంగా నిర్మించిన ఒక వంతెనపై కృష్ణమ్మ జలాలు పరుగులు పెడుతూ ఎన్నో రోజులుగా సాగునీటికి ఎదురుచూస్తున్న రైతుల కళ్లల్లో ఆనందాన్ని నింపే విధంగా కొత్తగా తీసిన కాల్వవెంట నీరు ముందుకు సాగి మానాజిపేట చెరువులోకి చేరడంతో రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. శుక్రవారం సీఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా గ్రామాల్లోకి సాగునీరు రావడంతో రైతుల హర్షధ్వానాల మధ్య సంబరాలు జరుపుకుంటున్న వేళ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సాగునీరు పారే వంతెన వద్ద సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను కేక్ కట్‌చేసి అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ రంగంతో మెరుగైన ఉపాధి లభిస్తుందని ఆకాంక్షించారు. బీడుపడిన పొలాలను ఎకరం ఎకరం తడుపుతూ పోతుంటే చెప్పలేని ఆనందం సొంత అవుతుందని కృష్ణా జలాల రాకను చూసి మురిసపోయారు.ప్రతి ఒక్కరి ఇంటికి చేరుతున్న సంక్షేమ పథకాలలో సీఎం కెసిఆర్ కనబడుతున్నారని అన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనే పాటకు సరితూగే విధంగా సీఎం కెసిఆర్ ప్రతి పనిని భగీరథ ప్రయత్నంతో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ప్రతి ఎకరాకు సాగునీటి కల్పతో రైతుల ఆర్థిక అభివృద్ధికి చేరువ చేస్తున్నారని అన్నారు. వివిధ రాష్ట్రాల్లో బిఆర్ఎస్ పార్టీ ఏర్పడిన అనంతరం సీఎం కెసిఆర్ జన్మదినం జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. గ్రామాల్లో కనిపించే నీళ్లలో సీఎం కెసిఆర్ ముఖం కనబడుతుందని అన్నారు.



సాగునీటిని పరిశీలిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

**ఖిల్లాఘనపురం,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజలకు సీఎం కెసిఆర్ నిత్యం సంక్షేమ పథకాలతో కనబడుతూ మహాత్ముడు అయ్యారని అన్నారు. రైతు కష్టంతోనే వచ్చిన నేత కావడంతో రైతుల కష్టాలు తీర్చడానికి సీఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. భూగోళంలో కెసిఆర్ లాంటి నాయకుడు లేడని తెలిపారు. 2015వ సంవత్సరంలో ప్రాజెక్టులకు రూపకల్పన చేసి దశలవారిగా సాగునీటిని రైతులకు అందిస్తున్నామన్నారు. ఘనపురం,పెద్దమందడి,వనపర్తి కెనాల్ ద్వారా కెఎల్ఐ కేటాయింపులు లేకుండా సీఎం కెసిఆర్ ప్రత్యేక చొరవతో నీళ్లందుతున్నాయని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులు పూర్తి కాకుండా కేసులు వేస్తూ ఆలస్యం అయ్యేలా ప్రతిపక్షాలు చేస్తున్నాయని తెలిపారు. కెఎల్ఐ కాల్వ ద్వారా రెండు లక్షల 75వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇవ్వాల్సి ఉండగా వనపర్తి నియోజకవర్గంకు 75వేల ఎకరాలకు సాగునీరు అందించడం కష్టంగా మారడంతో సీఎం కెసిఆర్‌ను ఒప్పించి వరద నీటి వాడుకలో తెలంగాణకు 25టిఎంసిల నీటిని 40టీఎంసిలకు పెంచామని గుర్తు చేశారు. కెఎల్ఐ కాల్వ కింద ఐదు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. రాబోయే తరాలకు సాగునీటి ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం చేశామని తెలిపారు. రైతుల పొలాలకు సాగునీటిని పంపిణీ చేయడమే కాక రైతుభీమా, రైతుబంధు పథకాలను అందజేస్తూ ఉచితంగా కరెంటు, పండించిన ధన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన సీఎం కెసిఆర్‌కు ప్రజలు అండగా ఉండాలని ఆకాంక్షించారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారు పాదయానతరలు చేస్తూ తెలంగాణ ప్రజలను వంచిం చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎన్నికల ఆయుధమైన ఓటుతో ఇతర పార్టీల వారికి గుణపాఠం చెప్పే విధంగా ప్రజల్లో చైతన్యం రావాలని అన్నారు. ఓటు అనేది భవిష్యత్ నిర్ణయానికి నాందిగా ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చింది రైతులకు నీళ్లు ఇచ్చింది బిఆర్ఎస్ పార్టీ కావడం సంతోషదాయకమని అన్నారు.కర్నె తండా లిఫ్ట్ 75 కోట్లతో పూర్తి చేస్తున్నామని అన్నారు. ఎత్తయిన ప్రాంతలకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో గిరిజన తండాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఐదువేల ఎకరాలకు కర్నెతండా లిఫ్ట్‌తో సాగునీరు అందిస్తామని అన్నారు. ప్రతి నీటిబొట్టును ఒడిసపట్టిన బీడుపడిన పొలాలను తడుపుతూ పంటల ద్వారా బంగారాన్ని పండించి బంగారు తెలంగాణగా మార్పు చేస్తామని తెలిపారు. ప్రజలు నేడు పట్టణాల నుండి పల్లెలకు బాట పడుతున్నారని గుర్తు చేశారు. వ్యవసాయ రంగం ఇచ్చే ఉపాధి ఏ రంగంలోనూ లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 60 శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే వ్యవసాయ రంగ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడబోతుందని అన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి ప్రజల నుండి వచ్చిన బిరుదు నీళ్ల

- మిగతా2లో..



కెక్ కట్‌చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆల



రైతులకు అన్నం వడ్డిస్తున్న మంత్రి

## సేవాలాల్ బోధనలు పాటించాలి: కలెక్టర్ జి.రవి

**- పీయూలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** సంత్ సేవాలాల్ మహరాజ్ బోధనలు, ఆచరణలు అమలు చేసుకుంటూ, పాటిస్తూ ముందుకు సాగాలని కలెక్టర్ జి రవి విద్యార్థులకు పిలుపునిచ్చారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో ఎసీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్ సమక్షంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువత పట్టుదలతో, భవిష్యత్తుకు ఒక ప్రణాళికలతో అడుగులు వేయాలని సూచించారు. విద్యార్థి దశలోనే సరైన మార్గాన్ని ఎంచుకుని సాగాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ గిరిజామంగతాయారు,ఓఎస్‌డీ మధుసూదన్‌రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎక్జామినేషన్ రాజ్‌కుమార్, ఎస్సీ,ఎస్టీ సెల్ డైరెక్టర్ మాలవీ పాల్గొన్నారు.



## నంది అవార్డు గ్రహీతను సన్మానించిన ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ ఐక్య వేదిక ద్వారా రాష్ట్ర స్థాయి నంది అవార్డు అందుకున్న బిజినపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన కవి గాయకులు, ఉద్యమకారుడు ఎండీ.జహంగీర్‌ను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి శుక్రవారం ఆయన కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని అకాంక్షించారు.



## కండక్టర్ నిజాయితీ..

**వీపనగండ్ల,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** బొల్లారం నుంచి కర్నూలు వెళ్తున్న కొల్లాపూర్ డిపోకు చెం దిన ఎక్స్‌ప్రెస్ బస్సు నంబర్ 241 నందు కల్వ రాలలో ఎక్కిన ప్రయాణికుడు బాలకృష్ణారెడ్డి తన రూ. 25 వేల విలువ గల సెల్‌ఫోన్ మరిచి పోయి బస్టాండ్‌లో దిగిపోయాడు. డ్యూటీలో ఉన్న కండక్టర్ సాయిశ్వర్ బస్‌లో ఫోన్‌ను గుర్తించి సదరు ప్రయాణికుని వివరాలు తెలు సుకుని ప్రయాణీకునికి ఫోన్ ద్వారా తెలియజేశారు. అప్పటికే హైద్రాబాద్ వెళ్తూ భూత్పూర్ దాటిన సదరు ప్రయాణికుడు బాలకృష్ణారెడ్డిని పెబ్బేరుకు మళ్లీ పిలిపించి కంట్రోలర్ సమక్షంలో ఫోన్‌ను అందజేశారు. బాలకృష్ణరెడ్డి ఇతర ప్రయాణికులు కండక్టర్, డ్రైవర్ల నిజాయితీని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



# దేశమంతా కేసీఆర్ పాలన కోరుకుంటున్నది..



జనరల్ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



అనాథాశ్రమంలో చిన్నారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



సింహగిరి ఆలయ పనులను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

- ఆయన నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలి
- మహబూబ్‌నగర్‌లో అనాథాశ్రమంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు
- రాష్ట్రంలోనే తొలి అక్రెడిటేషన్ పొందిన టీహబ్‌గా మనదే
- ఎక్సైజ్, పర్యాటక శాఖ శ్రీనివాస్‌గౌడ్
- ఊరూరా ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశమంతా అమలు కావాలని వివిధ రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారని ఎక్సైజ్, పర్యాటక శాఖ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఏనుగొండలోని అనాథాశ్రమంలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. విద్యార్థులకు పండ్లు, దుస్తులు,వాషింగ్ మెషిన్,పుస్తకాలు,నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ లాంటి వ్యక్తులు దేశానికి అవసరమని రైతులు కోరుతున్నారన్నారు. కేసీఆర్ జన్మదినాన్ని రైతులు పొలాల వద్ద సంతోషంగా జరుపుకొంటున్నారన్నారు. అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకున్న ప్రజలు కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**మార్కెట్ యార్డులో..**

మహబూబ్‌నగర్ మార్కెట్ యార్డుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన రైతులతో కేసీఆర్ జన్మదిన వేడుకల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. మార్కెట్ యార్డు వద్ద పెద్ద ఎత్తున తరలివచ్చిన పల్లి రైతులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే రైతులు బతుకులు మారాయన్నారు. రైతు సంక్షేమ రాజ్యం ఏర్పడిందన్నారు. రైతులకు పెట్టుబడి, పంటను విక్రయించే, కరెంట్ , నీళ్ల కష్టాలు తొలిగాయన్నారు. అనంతరం మంత్రి క్యాంప్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భూత్పూర్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో, నాయకులతో పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జనరల్ ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వార్డుల్లో పర్యటించి రోగులతో మాట్లాడారు. వివిధ అనారోగ్య సమస్యలతో దవాఖానలో చేరిన రోగులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందుతుందా లేదా అని రోగులను అడిగి తెలుసుకున్నారు.

**ఆలయ పనుల పరిశీలన**

పట్టణంలోని సింహగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద రూ.6కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు. ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులతో కలిసి పర్యటించారు. షెడ్డు, రోడ్డు పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్ యాదవ్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రహెమాన్, వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు శివరాజు, రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్,, వైస్ చైర్మన్ శ్యామ్యూల్, కోశాధికారి జగపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## కారణ జన్ముడు సీఎం కేసీఆర్...

**- ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు - ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**

**కల్వకుర్తి, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** ఉద్యమ నాయకుడు, రైతు బాంధవుడు, కారణ జన్ముడు, రైతు పక్షపాతి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అమరణ నిరాహర దీక్ష చేసి ఢిల్లీ పీఠాన్ని కదిలించి రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర రైతు బాంధవుడు, బంగారు తెలంగాణ కోసం పోరాడుతున్న అవిశ్రాంత శ్రామికుడు సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను కల్వకుర్తి పట్టణంలోని గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో, సీబీఎం కళాశాలలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాల విద్యార్థినుల మధ్య ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవులు, వెల్దండ జెడ్పీటీసీ ధ్యాప విజితారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి రైతు, ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పర్చేందుకు ఎకరానికి రూ.5వేలను రైతుబంధు క్రింద అందించడంతో పాటు ప్రమాదవశాత్తు మృతి చెందిన రైతు కుటుంబాన్ని ఆదుకోవడానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను అందించి రైతు పక్షపాతిగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని ఆయన అన్నారు. 24గంటల విద్యుత్ సరఫరా చేస్తూ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పర్చడంతో రైతన్న కష్టలను కడతేర్చి అప్పుల బాధ నుంచి రైతులను విముక్తి చేస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని, వృద్ధులకు, వికలాంగులకు, వితంతవులకు, ఒంటరి మహిళలకు పెన్షన్ అందిస్తూ మూడు పూటల భోజనాన్ని అందిస్తు పెద్ద కొడుకులా నిలిచారన్నారు. షాదిముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలను ప్రవేశ పెట్టి పేదింటి ఆడపిల్లలు కలిగిన తల్లిదండ్రులకు బాసటగా నిలిచి ఆడపిల్లలకు మేనమామ కానుకగా రూ.1లక్ష అందిస్తున్నారన్నారు.అనంతరం విద్యార్థినులకు నిఘంటువులను పంపిణీ చేశారు. పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకులకు విద్యార్థినులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పీఎసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గోవర్ధన్, మండల పార్టీ అధ్యక్షులు విజయ్‌గౌడ్, మున్సిపల్ కన్వీనర్ మధు, పీఎసీఎస్ డైరెక్టర్లు శ్రీనివాసు, రాము, కౌన్సిలర్లు సూర్యప్రకాష్, బోజిరెడ్డి, బాలునాయక్, శ్రీనివాసులు నాయకులు తాహేర్ అలీ తదితరులు ఉన్నారు.



విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేస్తున్న దృశ్యం

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**కల్వకుర్తి, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన గావించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులైన విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తితో పాటు వివిధ బాధ్యతలను నిర్వర్తించి వాటిలోని లోటుపాట్లను స్వయం అనుభూతి ద్వారా తెలుసుకున్నట్లు, విధుల నిర్వహణ పట్ల కష్ట నష్టాలన్ని తెలుసుకున్నట్లు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాలల ఉపాధ్యాయ బృందం బహుమతులను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్యగౌడ్, జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం రమాదేవి, కృష్ణయ్య, పాండు, తిరుపతమ్మ, శ్రావణి, పుష్పలత, జంగయ్య తదితరులు ఉన్నారు.

## బయోడిగ్రేడబుల్ కవర్లు ప్రారంభం..



**కల్వకుర్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో బయోడిగ్రేడబుల్ కవర్లను శుక్రవారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బయోడిగ్రేడబుల్ కవర్లు మట్టిలో కలుషితమై, ప్రకృతిని విగతం కానివ్వని తెలిపారు. కవర్లు మార్కెట్‌లో విడుదల చేశామని, పట్టణ ప్రజలందరు బయోడిగ్రేడబుల్ కవర్లను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు బోజిరెడ్డి, శ్రీనివాసులు, మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య, రాము, బీఆర్ఎస్ నాయకులు భాస్కర్‌రెడ్డి, నేరటి శేఖర్, అశోక్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన వాల్మీకి బోయ సంఘం

**నాయకులు,ఉద్యోగ సంఘం నాయకులు**



**గద్వాలటౌన్,ఫిబ్రవరి17ప్రభాతవార్త :** సీఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేసిన సందర్భంగా వాల్మీకి బోయ సోదరులు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి వాల్మీసి బోయ సంఘం నాయకులు,ఉద్యోగ సంఘం వాల్మీకి బోయ సోదరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాల చైర్మన్ జంబు రామన్‌గౌడ్, కౌన్సిలర్ మురళి, పిఎస్ చైర్మన్ వెంకటేష్, ఆలయ కమిటి డైరెక్టర్ జానకిరాములు, వాల్మీకి బోయ సంఘం నాయకులు, ఉద్యోగ సంఘం వాల్మీకి బోయ సోదరులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు



**కెటిదొడ్డి,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కెసిఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. వైస్ ఎంపిపి రామకృష్ణనాయుడు మాట్లాడుతూ దేశంలో రైతుల గౌరవాన్ని కాపాడే నాయకుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ఇలాంటి నాయకుడు రాష్టానిక ముఖ్యమంనరతి కావడం రైతుల పునర్జన్మ అన్నారు. కార్యక్రమంలో కెటిదొడ్డి గ్రామసర్పంచ్ పావని, రైతుబంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చక్రధర్‌రావు, యుగంధర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, హరికృష్ణ, నాసరుద్దిన్, నారాయణ, వివధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు సత్యనారాయణ, వీరేష్, కార్యకర్తలు, ప్రజలు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా నేత్రదాన శిబిరం

**చూపులేని వారికి చూపునివ్వండి**

**గద్వాల జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య**



**గద్వాలటౌన్,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ ఛైర్మన్ బండారి భాస్కర్ పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానం చేసి చూపులేని వారికి చూపునివ్వాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సరిత సన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట నేత్రదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కెసిఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని రాష్ట్రంలోనే మొదటిసారిగా గద్వాలలో నేత్రదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఇటిక్యాల వైస్ ఎంపిపి శ్రీనాథ్‌రెడ్డి, తిరుపతయ్య, వైద్యాధికారులు దివ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు



**మల్దకల్,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సింగిల్‌విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి, తిమ్మప్ప దేవాలయంలో అభిషేకాలు, అర్చనలు చేయించారు. కార్యక్రమంలో ఈఓ సత్యచంద్రారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నరెందర్, సర్పంచ్ యాకోబు, ఉపసర్పంచ్ చీకిన, మల్దకల్, ఎలుక వెంకటన్న, నిమ్మకాల గోవిందు, పూజారి నర్సింహులు, నాయకి మధు, వాల్మీకి పూజారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కలిసిన వాల్మీకి బోయ సంఘం నాయకులు



**కెటిదొడ్డి,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** సీఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేసిన సందర్భంగా వాల్మీకి బోయ సోదరులు శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండల కృష్ణమోహన్‌రెడ్డిని కెటిదొడ్డి మండల వాల్మీకి సంఘం నాయకులు నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామకృష్ణ, గట్టు మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హనుమంతునాయుడు, సర్పంచ్ తిక్కన్న, కెటిదొడ్డి మండల వాల్మీకి బోయ సంఘం నాయకులు కొండన్న, గోవిందు, మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దెలబండ, పెద్ద,చిన్న తండాలలో హాత్ సే హాత్ జోడో అభియాన్

**మల్దకల్,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** రాహుల్‌గాంధి ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గంలో జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు, మధ్య తరగతి ప్రజలు, పేద ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని, గ్యాస్ ధర రూ.1200లు చేసి ప్రజలపై భారం మోపారన్నారు. మున్సిపల్ ఛైర్మన్ శంకర్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేదన్నారు. మోడీ అధికారంలోకి వస్తే నల్లధనం బయటికి తెచ్చి ప్రతి అకౌంట్‌క పేద ప్రజలకు రూ.15 లక్షలు ఇస్తానని చెప్పారని ఇంతవరకు చేయ లేదన్నారు. కెసిఆర్ దళితున్ని ముఖ్యమంత్రిన చేస్తానని చెప్పి తానే ముఖ్యమంత్రి అయి కూర్చున్నాడన్నారు. మరోసారి దళిత బంధువు అని సొంత పార్టీ కార్యకర్తలకు ఇచ్చి దళతులను మోసం చేశారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బల్గెరా నారాయణరెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం వాల్మీకులకి ద్రోహం చేసిందని, 9 సంవత్సరాలలో రెండుసార్లు ఓట్ల కోసం వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని చేర్పించలేదన్నారు. మరోసారి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పిస్తానని అసెంబ్లీలో తీర్మాణం చేసి పది,పన్నెండు కులాలను కలిపి కేంద్రానికి పంపారన్నారు. మరోసారి వాల్మీకులు మోసపోకూడదని ఈసారి కెసిఆర్‌కి బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్ జమాల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు కిగాయత్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ అలెగ్జాండర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాజిద్, మల్దకల్ మండల అధ్యక్షులు వెంకటేష్, గట్టు మండల అధ్యక్షులు రవినాయుడు, వెంకటేష్ నాయక్, మద్దెలబండ మురళి, శివనాయక్, నిల్యానాయక్, నరసింహ నాయక్, మైనుద్దిన్, మోష, హాజి, వెంకటేష్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



హాత్ సే హాత్ జోడో అభియాన్‌లో కాంగ్రెస్ నాయకులు



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

# ప్రజలను మోసం చేయడానికే కాంగ్రెస్ జోడోయాత్ర..

**-దేవరకద్ర మండల బీఆర్ఎస్ నాయకులు**

**దేవరకద్ర,పిబ్రవరి 17 ప్రభాతవార్త:** ప్రజలను మోసం చేయడానికే కాంగ్రెస్ పార్టీ మరో సారి జోడోయాత్ర పేరుతో గ్రామాలలో తిరుగుతుందని దేవరకద్ర మండల బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. దేవరకద్రలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్ మండల నాయకులతో కలసి మాట్లాడారు. దేవరకద్ర మండలం చిన్నరాజమూర్‌లో టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్‌గౌడ్ బీఆర్ఎస్ పార్టీ,ఎమ్మెల్యే ఆల పై విమర్శలు చేయడంతో బీఆర్ఎస్ నాయకులు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రదీప్‌గౌడ్ పై తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డారు. దేవరకద్ర నియోజకవర్గ ప్రజలకు పంగనామాలు పెట్టేందుకే కాంగ్రెస్ పార్టీ యాత్రలు చేస్తుందన్నారు. ప్రదీప్‌కుమార్‌గౌడ్ చేసిన ఆరోపణలన్ని అసత్యఆరోపణలని వారు కొట్టిపారేశారు. ప్రజాధరణ కోల్పోయామన్నా భాదతో కాంగ్రెస్ నాయకులు ఏవేవో మాట్లాడుతున్నారన్నారు. వాటిని ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. యాత్రల పేరుతో కాలయాపన చేస్తూ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మభ్యపెడుతుందన్నారు.దేశంలో ఏరాష్ట్ర ప్రభుత్వం చేపట్టని ప్రజా సంక్షేమపథకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి రికార్డు సృష్టించిదన్నారు. గతంలో ఏప్రభుత్వం చేయని అభివృద్ధి పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. ఎమ్మెల్యే ఆలను విమర్శించే అర్హత ప్రదీప్‌గౌడ్‌కు లేదన్నారు. ఇంకిత జ్ఞానం లేకుండా ఆరోపణలు చేయడం మంచి పద్దతి కాదన్నారు. మంచిని విమర్శిస్తే ముందు భవిష్యత్తులో పుట్టగతులుండవన్నారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మూన్నూరు బాల్‌రాజ్,మూడా సభ్యుడు కరుణం రాజు,మార్కెట్‌చైర్మెన్ ఉమ్మిగారి వెంకటేశ్,మాజీ యం పీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు,సర్పంచ్ సక్కరి అంజనేయులు, పిఏసిఎస్ చైర్మెన్ దోకూర్ నరేందర్‌రెడ్డి,నాయకులు కొండ శ్రీనివాస్‌రెడ్డి, దొబ్బలి అంజనేయులు,చల్మారెడ్డి,బాలస్వామి,సయ్యద్ గౌస్,మెడికల్‌షాపు రాము,శివానంద్,బైండ్లరాము, రాధాకృష్ణ,జకీ, చల్మారెడ్డి, ఆల సైనికుడు హజ్జు,భార్గవ్,యుగేందర్‌రెడ్డి, మజహార్, ఖాజాలతో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



దేవరకద్రలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

# కృష్ణవేద స్వీట్, బేకరి సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మల్దకల్,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో షాప్ యజమాని వీరేష్ ఆహ్వానం మేరకు కృష్ణవేద స్వీట్స్ బేకరి సెంటర్‌ను ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువత వ్యాపార రంగంపై దృష్టిపెట్టి స్వయంశక్తితో ఎదిగేందుకు ఆలోచించడం అభినందనీయమన్నారు. మండల కేంద్రంలో వృత్తిరిత్యా ఇలాంటి వ్యాపారాలు పెట్టుకోవడంతో మండల ప్రజలతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు అందుబాటులోకి రావడం వల్ల వ్యయ ప్రయాసాలు కూడా తగ్గుతాయని అన్నారు. మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో కృష్ణవేద స్వీట్ బేకరి సెంటర్ రోజు రోజుకు అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి వెంట సర్పంచ్ యాకోబు, మండల బిఆర్ఎస్ యంగ్ టైగర్ పెద్దపల్లి అజయ్, మాజీ జడ్పీటిసి ఎల్కూర్ భాస్కర్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పెద్ద వెంకటన్న, బిఆర్ఎస్ నాయకులు తాటికుంట చంద్రశేఖర్‌రెడ్డి, నరెందర్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్ వలీ, మధునాయుడు, ప్రభాకర్, తిమ్మరాజ్, బద్రి, మండల బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు నీలపల్లి ప్రవీణ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



స్వీట్, బేకరి సెంటర్‌లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..



దేవరకద్రలో కేక్‌కట్ చేస్తున్న యంపీపీ



జీన్గరాలలో కేక్‌కట్ చేస్తున్న బీర్ఎస్ నాయకులు

**దేవరకద్ర,పిబ్రవరి 17 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో శుక్రవా రం ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకద్రలో యం పీపీ రమాశ్రీకాంత్‌యాదవ్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్‌ల అధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబరాలను నిర్వహించారు.అందరికి సీట్లు పంచిపెట్టారు. స్థానిక పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చే శారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మూన్నూరు బాల్‌రాజ్,మూడా సభ్యుడు కరుణంరాజు,మార్కెట్‌చైర్మెన్ ఉమ్మిగారి వెంకటేశ్,మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు,సర్పంచ్ సక్కరి అంజనేయులు,పిఏసిఎస్ చైర్మెన్ దోకూర్ నరేందర్‌రెడ్డి,నాయకులు కొండ శ్రీనివాస్‌రెడ్డి,దొబ్బలి అంజనేయులు,చల్మారెడ్డి,బాలస్వామి,సయ్యద్ గౌస్,మెడికల్‌షాపు రాము,శివానంద్,బైండ్లరాము,రాధాకృ ష్ణ,ఆల సైనికుడు హజ్జు,భార్గవ్,యుగేందర్‌రెడ్డి,మజహార్,ఖాజాలతో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**జీన్గరాలలో...** దేవరకద్ర మండలం జీన్గరాలలో శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి,యంపీటీసీ తిరుపతయ్యల అధ్వర్యంలో ఈ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలను నిర్వహించారు. సీట్లు పంచిపెట్టారు.ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నరసింహ్మారెడ్డి,సీనియర్ నాయ కుడు భాస్కర్‌గౌడ్,వడ్డె శ్రీనివాసులు,అనంతరెడ్డి,రమేశ్ గౌడ్,వెంకటేశ్‌లతో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయరంగంతోనే మెరుగైన ఉపాధి..!

**మొదటి పేజీ తరువాయి భాగం...**

నిరంజన్‌రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలో విజన్ ఉన్న సీఎం మంత్రులు ఉండడం ద్వారానే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఘనపురం బ్రాంచ్ కెనాల్ 100 కోట్లతో ప్రారంభమై 25 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తుందని అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో 15 వేల ఎకరాలు దేవరకద్ర నియోజకవర్గంలో 15 వేల ఎకరాలు దేవరకద్ర నియోజకవర్గంలో పదివేల ఎకరాలకు సాగునీరు అందించి ఈ ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తునానని అన్నారు. గత పాలకుల స్వార్థంతోనే తెలంగాణ ప్రాంతం వెనుకబడిపోయిందని గుర్తుచేశారు. సీఎం కెసిఆర్ పుట్టినరోజు నీళ్లు రావడం ఆనందదాయకమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెంది పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని తెలపారు. తెలంగాణ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు రైతుభీమా, రైతుబంధు సాగునీటిని అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. సాగునీరు వస్తున్న కాలువల వెంట మంత్రి నిరంజన్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పర్యటించి సాగునీటి రాకను పరిశీలించారు. రెండు ఎత్తైన గుట్టల మధ్య నీరు ప్రవహించే విధంగా సాగునీరు పారడానికి వంతెన నిర్మాణాన్ని చేపట్టడం హర్షించే విషయమని అన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి సహకరించిన గుత్తేదారులను రైతులను మంత్రి నిరంజన్‌రెడ్డి శాలువాతో అనంతరం రైతులకు అన్నదానం చేస్తూ మంత్రి స్వయంగా అన్నం వడ్డిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. రైతును రాజుగా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిపి కృష్ణానాయక్, జడ్పీటిసి సామ్యనాయక్, పిఏసిఎస్ ఛైర్మన్ మురళీధర్‌రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ తీనేటి బాలేశ్వర్‌రెడ్డి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు బాల ఆంజనేయులు గౌడ్, వెంకటరమణ, సతీష్, రామ్‌రెడ్డి, బాలస్వామి, పినానాయక్, రాజునాయక్, ఎంపిటిసి నాగన్న, బిఆర్ఎస్ నాయకులు విక్రమ్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ దవాఖాన సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సాగునీటిని పరిశీలిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

## మేస్త్రీలకు అవగాహన సదస్సు


**సాయి చైతన్య స్టీల్ అండ్ సిమెంట్ ఆధ్వర్యంలో నిర్వహణ**



మేస్త్రీలకు బైక్‌ను అందజేస్తున్న నిర్వహకులు


**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** ఇల్లు కట్టే విషయంలో నాణ్యమైన స్టీల్ ఉపయోగించాలని సాయి స్టీల్ ప్రొప్రాయిటర్ వెంకట్రాంరెడ్డి మేస్త్రీలకు సూచించారు. శుక్రవారం జడ్చర్ల మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో సాయి చైతన్య స్టీల్ ఏజెన్సీస్ ప్రొప్రాయిటర్ ఆధ్వర్యంలో మేస్త్రీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో స్టీలు ప్రత్యేకతను ఎంఎస్ లైఫ్ స్టీల్ రిటైల్,అధినేత సుజాయ్,బీడీఎం భాస్కర్ సాగర్,బీడీవో సురేశ్ కుమార్,ఎస్వో నరసింహ మేస్త్రీలకు బైక్‌లు ఇతర బహుమతులు అందజేశారు. సేల్స్ పెంచిన మేస్త్రీలతో సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి చికూరి వెంకటేశ్ పాల్గొన్నారు.

## యూత్ నాయకులు అధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**దేవరకద్ర,పిబ్రవరి 17 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం బీఆర్ఎస్ యూత్ నాయకులు అధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలను నిర్వహించారు.అందరికి సీట్లు పంచిపె ట్టారు.ఈకార్యక్రమంలో యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్,బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, యూత్‌నాయకులు బండహన్మిరెడ్డి,అయ్యపురెడ్డి,బైండ్లరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో తీరిన సాగునీటి ఎద్దడి



**పాన్‌గల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** గత 15 రోజుల నుండి కెఎల్ఐ ద్వారా వచ్చే సాగునీరు అందక రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న సందర్భంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా కోడేరు మండలం ముత్తిరెడ్డిపల్లి వద్ద కాలువ కట్ట తెగిపోయి నీటి పారుదలకు అంతరాయం ఏర్పడడంతో త్వరితగతిన మరమ్మతులు పూర్తి చేయించి తిరిగి సాగునీటిని విడుదల చేయించారు. కాగా శుక్రవారం మండల కేంద్ర సమీపంలోకి సాగునీటి రాకతో టిఆర్ఎస్ నాయకులు సాగునీటికి పువ్వులతో స్వాగతం పలికారు. దీంతో రైతుల ఇబ్బందులు తొలగినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ వెంకటయ్య నాయుడు, జిల్లా ఎస్టీసెల్ నాయకులు చంద్రశేఖర్ నాయక్, సర్పంచ్ వెంకటయ్య యాదవ్, టిఆర్ఎస్ నాయకులు తిరుపతయ్య, నవీన్‌రెడ్డి, మల్లేష్, హాలీంతో పాటు ఆయా గ్రామాల నాయకులు ఉన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినోత్సవం


శబరిమలైలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు


మార్చాలలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు


సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలోని శబరి మలైలో అయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి యువసేన నాయకులు భాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకల్లో స్వీట్లను పంచి పెట్టారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడు సంతోషంగా ఉండాలని, చిరకాలం ప్రజా సేవకే అంకితం కావాలని ఆయన అకాంక్షించారు. రాబోవు రోజుల్లో సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ దేశ రాజకీయాల్లో క్రీయాశీలక పాత్ర పోషించనున్నారు. నాయకులు నర్సింహ్మ, శంకర్, రాజు ఉన్నారు.

**కల్వకుర్తిలో:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేశం పుల్లారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వట్టెపు బాలయ్య, రైతుబంధు సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పాత గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులతో కలిసి కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకల్లో గ్రామస్తులకు పండ్లను పంచి పెట్టారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడు సంతోషంగా ఉండాలని, చిరకాలం ప్రజా సేవకే అంకితం కావాలని వారు అకాంక్షించారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్, పీఎస్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు అరటిపండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు వెంకట్‌రెడ్డి, స్కూల్ చైర్మన్ వెంకటయ్య, ఎంపీటీసీ సంతోష మల్లేష్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మాజీ ఉప సర్పంచ్ మదన్ మోహన్‌రావు, వార్డు సభ్యులు గౌసుద్దీన్, రంగయ్య, శ్రీశైలం, శేఖర్, లింగం, టీఆర్ఎస్ నాయకులు రాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, పాపయ్య, సాయిలు, తాజుద్దీన్, రాములు, అంజి, నర్సింహ్మ, వట్టెపు శ్రీను, మార్చాల శ్రీను, వట్టెపు కిశోర్, శ్రీకాంత్, పురుషోత్తం, కిరణ్, బాలరాజు, రమేష్, కృష్ణ తదితరులు ఉన్నారు.

**మూసాపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** మూసపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని జడ్పీటిసి ఇంద్రయ్యాసాగర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినిలకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి ఇంద్రయ్యాసాగర్, ఎంపిపి గుపని కళావతి కొండయ్య, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ యాదవ్, సింగిల్ విండో ఛైర్మన్ బండ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల రైతుసంఘం అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు ఎండి జమీర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు గడ్డమీద సత్యమ్మ, వన్నం శ్రీనివాసులు, బోయిన శేఖర్, నిర్మలా కాశీనాథ్, దేవరకొండ స్వరూప, ఉప సర్పంచ్‌లు కోట్లరవి, అనిల్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు పల్లి శివరాములు, మచ్చెందర్, టైలర్ ఖాలిమ్, దాసరి వెంకటేష్, శర్మ, ఆంజనేయులు, ఎండి అర్షద్, బాలచందర్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు వినతి అందజేసిన గిరిజన నాయకులు


కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

**వెల్దండ, ఫిబ్రవరి17, ప్రభాతవార్త:** అల్లంతోట బావితా నుంచి కళ్యాణవాగు తాండ హబిటేషన్‌ను బొల్లంపల్లి గ్రామ పంచాయతీలో కలుపాలని కోరుతూ, జోద్యానాయక్ తాండను ఎంజీ కాలనీ తండాల్లో కలుపాలని కోరుతూ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్‌నాయక్, మాజీ ఎంపీటీసీలు హన్మంతునాయక్, రామచందర్, కాదూరాం, ఆర్. వినయ్‌కుమార్, ఆర్. రఘు వినయ్‌లు శుక్రవారం జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌళిక వసతుల సదుపాయాల కల్పన కోసం, తాండల అభివృద్ధికి వీలినం చేయాలని కోరారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**మూసాపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** మూసాపేట మండల పరిధిలోని నంది పేట్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఘనంగా సెల్ఫ్ గవర్నమెంట్ జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయుడిగా టి. గణేష్ బాధ్యతలు నిర్వహించారు. డీఈఓగా అనురాధ, ఎంఈఓగా లత తమ బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. నరసింహ, పాఠశాల సీనియర్ టీచర్ల యిన యాదయ్య, గోవర్ధన్‌రాజ్, సంధ్యారాణి, ఉమర్‌ఖాన్, రవినాయక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై టిఫిన్ చేసిన మంత్రి


రోడ్డుపై ఉన్న టిఫిన్ సెంటర్‌లో టిఫిన్ చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**ఖిల్లాఘనపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రాఘవేంద్ర టిఫిన్ సెంటర్ వద్ద శుక్రవారం ఉదయం మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి రోడ్డుపై టిఫన్ చేశారు. హోటల్ యజమాని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త దాసర్ల భూమయ్యను క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. స్వయం ఉపాధితో ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని అన్నారు. ప్రతి ఒక్కరు చేసే పనిలో నిబద్ధతతో చేయాలని మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆకాంక్షించారు. హోటల్‌కు వచ్చి మంత్రి నిరంజన్‌రెడ్డికి హోటల్ యజమాని దాసర్ల భూమయ్య శాలువాతో ఘనంగా సత్కరించారు. రుచికరమైన వంటలు చేసినందుకు హోటల్ నిర్వాహకులను మంత్రి అభినందించారు.

## ఆసుపత్రిలో పండ్లు పంపిణీ


ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**వీపనగండ్ల, ఫిబ్రవరి17 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా వీపనగండ్ల మండల ఆసుపత్రి వైద్యాధికారి డా. వంశీకృష్ణ ఎంఓ ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలకు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డా. రాజశేఖర్, డా. శ్వేత, విజయకుమారి, చందు, ఎఎన్ఎం భారతి, రాఘవేందర్, డీఈఓ, స్టాఫ్‌నర్సు పాల్గొన్నారు.

## మొక్కలను సంరక్షించి మానవ మనుగడకు తోడ్పడాలి

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** మొక్కలను సంరక్షించి మానవ మడనుగడకు తోడ్పాటునందించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. శుక్రవారం వాటర్‌డే సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ బంగ్లా పరిసరాలలో ఉన్న మొక్కలకు జిల్లా కలెక్టర్ నీరు పోశారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం నీరు పట్టించి మొక్కలను సంరక్షించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.

# సీఎం కేసీఆర్ కృషితోనే రాష్ట్రాభివృద్ధి

**● కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**


వెల్దండలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే

**వెల్దండ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ కృషితోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో భాగంగా వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపె జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిలు, జెడ్పీటీసీ సభ్యురాలు ధ్యాప విజితారెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూటికో, కోటికో... సీఎం కేసీఆర్ లాంటి నాయకులు పుడుతారని, తెలంగాణ ప్రజల కష్టాలను తీర్చేందుకు కారణజన్ముడుగా సీఎం కేసీఆర్ అవతారమెత్తారని, సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ దేశ్ కి నేత గోళి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సంజీవ్‌కుమార్, భాస్కర్‌రావు, దార్ల కుమార్, వెంకటేశ్వర్‌రావు, అంజినాయక్, విస్లావత్‌కుమార్, రాజు, పత్యనాయక్, రామకృష్ణ, భీరయ్య, గోళి మధుసూదన్‌రెడ్డి, వెంకటయ్య, శంకర్, నర్సింహ్మ ముదిరాజ్, నారాయణనాయక్, శ్రీనునాయక్, కాదూరాం, జంగిలి యాదగిరి, ప్రసాద్, దేవేందర్, గజిని శ్రీను, వెంకటేష్ ముదిరాజ్, పాండునాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

**ఖిల్లాఘనపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అప్ప రెడ్డిపల్లి, సల్కలపూర్ గ్రామాలను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి సివిల్ సప్లై డిఎం కొండల్‌రావు సందర్శించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని అన్నారు. మన ఊరు మనబడి పనేలు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మిగిలిపోయిన పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు స్పందించే మధ్యాహ్న భోజనము పథకం పరిశీలించి విద్యార్థులకు నాణ్యవంతంగా భోజనం అందించాలని అన్నారు. పాఠశాలల్లోని స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తక్షణమే తొలగించాలని ఆదేశించారు. మండల కేంద్రంలో శానిటేషన్ పనులను పరిశీలించారు. వాటర్ డే సందర్భంగా ప్రతి చెట్టు కు నీరును అందించాలని అన్నారు. మొక్కలను పెంచి వన సంపదను పెంపొందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కేంద్ర సహకారంతోనే గ్రామాల అభివృద్ధి

**● రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**తెల్కపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నేరుగా సహాయం అందించడం ద్వారానే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజాగోషా బిజెపి భరోసా కార్నర్ సమావేశం శక్తి కేంద్ర ఇంఛార్జి కె.వి. రమణారెడ్డి అధ్యక్షతన మండల పరిధిలోని చిన్న ముద్దనూరు గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి సుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు గ్రామస్థాయిలో ఇంటింటికి ప్రతి కార్యకర్త తెలియజేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకం కింద పేద వారికి ఉచిత కనెక్షన్, గ్రామ అభివృద్ధి కోసం గ్రామాలలో సిసి రోడ్లు, ఎల్ఈడి బల్బులు, రైతు వేదికలు, డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనం లాంటి ఎన్నో పథకాలు కేంద్ర ప్రభుత్వం నిధుల వల్ల గ్రామ పంచాయతీకి నేరుగా ప్రధాన మంత్రి నరెంద్రమోడీ ఇస్తున్నారని అన్నారు. కరోనా కష్టకాలంలో పేదవారు ఆకలితో అలమటించకుండా 3 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరికి 5 కిలోల చొప్పున బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నారని అన్నారు. కరోనాలో ప్రతి ఒక్కరికి ఉచితంగా వ్యాక్సిన్ పంపిణీ, రైతులకు ఎరువులపై సబ్సిడి అందజేసినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ నెరవేర్చలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలనుప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలోమండల అధ్యక్షులు గన్నోజునరెంద్రచారి, సీనియర్ నాయకులు కొండ నాగేష్, ప్రధాన కార్యదర్శి బాబుసాగర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు అతినారపు వెంకటేష్, బూత్ అధ్యక్షులు శివ, మండల సోషల్ మీడియాకన్వీనర్ నరేష్, సత్యం, కుర్మయ్య, ఈశ్వర్ పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం


విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారిన దృశ్యం

**తెల్కపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీమోహనాచార్యులు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒకరోజు విద్యా బోధనలు నిర్వహించడం వలన భవిష్యత్తులో ఉన్నతశిఖరాలను చేరుకుంటారని అన్నారు. పాఠశాలలో మొత్తం 39 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అందులో డీఈఓగా అంజి, డిప్యూటి డీఈఓగారాజేశ్వరి, ఆర్జెడీగా మల్లేష్, ఎంఈఓగా శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులుగా కవితలు వ్యవహరించారు. విద్యార్థి ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఒకరోజు మా తోటి విద్యార్థులతో కలిసి వారిక మేము ఉపాధ్యాయులుగా బోధించడం వలన మాకు ఎంతో అనుభవాన్ని నేర్చుకున్నాము అదేవిధంగా మా ఉపాధ్యాయులు మేము ఎంత అల్లరి చేశామో మేము ఒకరోజు ఉపాధ్యాయులుగా ఉండి చూడగలి గామన్నారు. అనంతరం విద్యార్థి ఉపాధ్యాయులు చక్కగా బోధించిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిచ్చన్న, శ్రీనివాసులు, చాంద్‌పాషా, మల్లేష్‌గౌడ్, శంకరయ్య, లలిత, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఓయు విద్యార్థి నాయకుడు కట్టా శేఖర్



**వీపనగండ్ల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రైవేట్ డిగ్రీ కళాశాల టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా శేఖర్ బరిలోకి దిగనున్నారని కట్టా శేఖర్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఓయులో విద్యార్థి నాయకునిగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధించడంలో కృషి చేశానని అన్నారు. కరోనా పరిస్థితులలో టీచర్స్ పక్షాన ఉండి కళాశాల యాజమాన్యాలతో మాట్లాడి అనేక సమస్యలను పరిష్కరించడం జరిగందని ఆయన తెలిపారు. టీచర్స్‌కు ఏ అత్యవసర సమయాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా అందరితో కలిసి పోరాటం చేశానని అన్నారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైద్రాబాద్ టీచర్స్ అందరు నా నాయకత్వాన్ని బలపర్చడంతో రాష్ట్ర అధ్యక్షునిగా కొనసాగుతూ అనేక సమస్యలు తీర్చడం జరిగింది. మన మందరం కలిసికట్టుగా పోరాడాలని ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

## సిగ్రిగేషన్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్


సిగ్రిగేషన్ సెంటర్ షెడ్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**కల్వకుర్తి, ఫిబ్రవరి17 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న సిగ్రిగేషన్ నిర్మాణ పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలో ప్రతి రోజు సేకరిస్తున్న ఇంటింటి చెత్తను వేరు చేసి కాలుష్యాన్ని నివారించేందుకు అవసరమయ్యే పరికరాలనుఏర్పాటు చేయుటకు ఐటీసీ సంస్థ వారు పరిశీలించినట్లు తెలిపారు. త్వరలోనే వ్యర్థాలను వేరు చేసి సైక్లింగ్ వనురులను గుర్తించి వేరు చేసే పరికరాలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, ఏఈ శివకృష్ణ, ఐటీసీ సంస్థ ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





ఉపాధ్యాయులతో ఉపాధ్యాయులైన విద్యార్థులు

**దేవరకద్ర, ఫిబ్రవరి17 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం కౌకుంట్ల, లక్ష్మీపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో విద్యార్థులు ఉపా ధ్యాయుల వేశాధారణలో విద్యభోదన తీరు అందరిని అలరించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఉపాద్యాయులు, ప్రజాప్రతినిధులు, విధ్యారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి మైక్‌సెట్ వితరణ


మైక్‌సెట్ బహుకరిస్తున్న దృశ్యం

**వెల్దండ, ఫిబ్రవరి17, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ వెనుక భాగంలో ఉన్న మల్లన్న స్వామి దేవాలయానికి శుక్రవారం మండల కేంద్రానికి చెందిన బయ్య మల్లయ్య ఆలయ నిర్వాహకులకు అందించారు. దేవాలయాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు అపర్ణ అంజియాదవ్, సాయన్నయాదవ్, శ్రీశైలం, తిరుపతయ్య, కొండయ్య, బాలకృష్ణతో పాటు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా శివస్వాముల ఇరుముడి కార్యక్రమం


ఇరుముడితో బయలుదేరుతున్న శివస్వాములు

**వెల్దండ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో శివస్వాముల ఇరుముడి మహాపడిపూజ కార్యక్రమాలను శివస్వాములు ఘనంగా నిర్వహించారు. గత 41 రోజుల పాటు శివ మాల ధరించి భక్తి శ్రద్ధలతో శివనామ స్మరణతో గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో పూజలు నిర్వహించారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని శివ మాలతో ఇరుముడి కార్యక్రమానికి తరలివెళ్తున్న శివస్వాములను గ్రామస్తులు మహా మంగళహారతులు అందించారు. గ్రామానికి చెందిన కొమ్ముగోని శ్రీనివాస్‌గౌడ్ శివస్వాములకు భీక్షా, గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాజు, రాఘవేందర్, శేఖర్‌గౌడ్, వీరారెడ్డితో పాటు శివస్వాములు తదితరులు ఉన్నారు.

## బాధితురాలికి ఆర్థిక సహాయం

**వెల్దండ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి గుద్ధటి పారిజాత గత కొన్ని నెలల నుంచి పక్షవాతం వ్యాధితో బాధపడుతున్నది. పారిజాత వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు జంగిలి యాదగిరి రూ. 3వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో ప్రసాద్, బాలకృష్ణ, దేవేందర్, చందు, బద్రీ, శేఖర్, రాజు, రఘుగౌడ్, రవికుమార్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## గ్రామ స్థాయిలో యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేద్దాం!



సమావేశంలో మాట్లాడుతున్న కుడుముల చంద్రకాంత్‌రెడ్డి

**వెల్దండ, ఫిబ్రవరి17, ప్రభాతవార్త:** గ్రామ స్థాయిలో యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేద్దామని రాష్ట్ర అధికార ప్రతినిధి కుడుముల చంద్రకాంత్‌రెడ్డి, శేఖర్‌లు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ తాలూకా స్థాయి కార్యకర్తల సమావేశాన్ని తాలూకా అధ్యక్షులు అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో యూత్ జోడో... బూత్ జోడో కార్యక్రమాన్ని ప్రతి బూత్‌లో 5 మంది క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలను ఎంపిక చేసి రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే దిశగా కార్యకర్తలను పనిచేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దెదించడానికి రాజీలేని పోరాటం చేయాలని, పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు అహర్నిశలు శ్రమించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పుస్తకాల రాహుల్, రాము, రవికాంత్‌గౌడ్, దళపతిగౌడ్, శ్రీనివాస్‌యాదవ్, జనార్ధన్‌రెడ్డి, శ్రీశైలం, బాలరాజు, జంగయ్యగౌడ్, శ్రీధర్‌రెడ్డి, అలీ, మహేష్, కొండలుయాదవ్, భరత్‌గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## మొక్కలను సంరక్షించి మానవ మనుగడకు తోడ్పడాలి



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** మొక్కలను సంరక్షించి మానవ మడనుగడకు తోడ్పాటునందించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. శుక్రవారం వాటర్‌డే సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ బంగ్లా పరిసరాలలో ఉన్న మొక్కలకు జిల్లా కలెక్టర్ నీరు పోశారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం నీరు పట్టించి మొక్కలను సంరక్షించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.

## దేవరకద్ర మండలంలో రెండవరోజు కాంగ్రెస్ జోడోయాత్ర



**దేవరకద్ర,ఫ్రిబ్రవరి 17 ప్రభాతవార్త:** ఏఐసిసి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్మాత్మకంగా చేపట్టిన హాత్ సేహాత్ జోడో యాత్రలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రాచారం కార్యక్రమాన్ని ఆ పార్టీ దేవరకద్రలో శుక్రవారం రెండవరోజు కోయిల్‌సాగర్‌లో ఎంతో ఉత్సహాంగా నిర్వహిం మండలంలో రెండవరోజు ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కుర్వరాందాసు అద్వ ర్యంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ ఈ యాత్రను నిర్వహించారు. మండలంలోని ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఈ యాత్రలో భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా కోయిల్‌సాగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రదీప్‌గౌడ్ ప్రసంగించారు.

**ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు : టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్...** ప్రజలను కేంధ్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ జోడో యాత్రలో అరోపించారు.ఈ ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక పాలనను కొనసాగిస్తున్నాయని ఆయన విమర్శిం చారు. ఈ పాలనకు అంతమొందించే సమయం ఆసన్నమైందన్నారు.కేవలం 9నెలల్లో బీఆర్ఎస్ అవినీతి పాలన అంతమై సోనియమ్మ రాజ్యం వస్తుందన్నారు. అప్పుడే రైతాంగం కష్టాలు తీరుతాయన్నారు.దేవరకద్ర పాలన అవినీతి కమీషన్లతో రాజ్యమేలుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకేసారి 2లక్షల రైతు రుణ మాఫీ చేసి రైతులకు రుణ విముక్తిచేస్తామన్నారు. అలాగే రైతు పండించిన ప్రతి పంటకు ముందుగానే గిట్టుబాటు ధరలు నిర్ణయిస్తామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం వ్యవసాయానికి అనుసందానం చేసి రైతుల ఖర్చులను తగ్గిస్తామన్నారు.అలాగే ధరణి,గ్యాస్ సిలిండర్,పెట్రోల్, డిజిల్ పోడుభూముల క్రమబద్దీకరణ,రుణమాఫీ విషయాలను తమ ప్రసంగంలో ప్రస్తావించారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు.పార్టీ కీలక హామీలను కూడ ఆయన ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్మాత్మకంగా చేపట్టిన హాత్‌సే హాత్ జోడో యాత్రకు ప్రజలనుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. ఈ యాత్రలో ప్రజలు తమ సమస్యలను కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకవస్తున్నారన్నారు.ప్రతి గ్రామంలో చాలా సమస్యలున్నాయన్నారు.ఈ సందర్భంగా ఆ సమస్యలన్ని తెలుసుకొంటున్నామన్నారు. పేద,సామాన్య ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే చేసే పనులను యాత్రలో ప్రజలకు ప్రకటించారు. ఏఐసిసి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్మాత్మకంగా చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రకు ప్రజలు హారతులతో ఘనస్వాగతం పలుకుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఓబిసి ప్రధానకార్యదర్శి వేణుగోపాల్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుర్వరాందాసు,టీపీసీసీ ఓబిసి ఉపాధ్యక్షుడురాజమూరి శ్రీనివాసులు, చందూగౌడ్, ఖాజా, కేశవులు, గోవర్దన్, నాగిరెడ్డి, వెంకటేశ్, కథలప్ప, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాండ్ర పాఠశాల విద్యార్థుల అస్వస్థతపై డీఈఓ విచారణ



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డీఈఓ గోవింద రాజులు పేర్కొన్నారు. కల్వకుర్తి మండలంలోని తాండ్ర ఉన్నత పాఠశాలలో గురు వారం మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్తతకు గురైన సంఘ టనపై శుక్రవారం పౌరసరఫరాల జిల్లా మేనేజర్ బాలరాజ్‌తో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు విచారణ నిర్వహించారు. మండల విద్యాధికారి, ఎంపీడీఓ, గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పాఠశాల సరిసరాలను,తాగునీరు,మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులు, వంట ఏజెన్సీలను, పాఠశాల హెచ్ఎం విచారించారు. పాఠశాలలో వచ్చిన నూతన బియ్యాన్ని పరిశీలించి నమూనాలను సేకరించారు. మధ్యాహ్న భోజనం సంబంధించిన బియ్యం, కందిపప్పు పరిశీలించి శాంపిల్ సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అస్వస్థ ఘటనపై విచారణకు వచ్చా మన్నారు. వంట ఏజెన్సీని మార్చినట్లు డీఈఓ తెలిపారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండేందుకు మహిళా కార్మికులను నియమించినట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విధుల్లో నిర్లక్ష్యం వహించిన తాండ్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు కస్నానాయక్‌కు మెమో జారీ చేసినట్లు డీఈఓ గోవిందరాజులు తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎంఈఓబాసునాయక్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఉన్నారు.

## కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు..

### ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్



**జడ్చర్ల, ఫిబ్రవరి17 ప్రభాతవార్త :** తపస్ టిపియుఎస్ ఆధ్వర్యంలో శుక్ర వారం స్థానిక ప్రేమరంగ గార్డెన్‌లో నిర్వహించిన విజయీభవ కార్యక్రమానికి ప్రధాన వక్తగా శ్రీ యండమూరి వీరేంద్రనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు. మహా పరుషులు అవుతారు. విద్యార్థులుగా మీరు చేయాల్సిందల్లా ఏమి చదివిన, ఏమి చేసినా ఇష్టంగా చేయండి. ఉన్న స్థితినుండి ఉన్నత స్థితికి ఎదగాలంటే అది కేవలం చదువు ద్వారా మాత్రమే సాధ్యం అని సోదాహరణంగా వివరించారు. కార్యక్రమంలో జడ్చర్ల మండల విద్యాశాఖాధికారి మంజులాదేవి, టిపియుఎస్ జిల్లా అధ్యక్షులు బి.సునిల్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం బాబునాయుడు, మండల తపస్ అధ్యక్ష, కార్యదర్శులు మధు సూదన్‌గౌడ్, బి. కృష్ణయ్య, ట్రెజరర్ శ్రీనివాసులుశెట్టి, కృష్ణగౌడ్,విద్యుల్లత, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో కల్వకుర్తిది ప్రత్యేక పాత్ర



**కల్వకుర్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** సామాజిక సేవలో లయన్స్‌క్లబ్ కల్వకుర్తిది ప్రత్యేక పాత్ర అని లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ బావండ్ల వెంకటేష్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బావండ్ల వెంకటేష్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా అన్నదానం మహాదానం అన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మీల్స్‌ఆన్ వీల్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శ్రీశైలం వెళ్తున్న భక్తులు 300 మందికి అన్నదానం చేశారు. అన్నదానం దాత జూలూరి రమేష్‌బాబు,క్లబ్ అధ్యక్షులు లయన్ కలిమిచెర్ల రమేష్‌లు ఉన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, రీజియన్ కార్యదర్శి వెంకటస్వామి, జాయింట్ సెక్రటరి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కోశాధికారి శివ్వ జగదీశ్వర్, తర్నికల్ శ్రీనివాస్, బాదం రాఘవేందర్‌తో పాటు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

# బ్యాంకు రుణాల మంజూరుకు సరైన డీ.పీ.ఆర్‌లు సమర్పించకపోవడమే ప్రధాన కారణం

### డీ.పీ.ఆర్‌లను చేయడానికి బ్యాంకుల నుంచి సహాయకులను నియమించండి : నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** వివిధ వ్యాపారాలు పెట్టుకోవడానికి ఔత్సాహికులు,మహిళా సంఘాలు, డీ.పీ.ఆర్‌లతో రుణాలకై బ్యాంకులకు ధరఖాస్తు చేసుకుంటున్నారు కానీ డీపీఆర్‌లు బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా లేకపోవడంతో రుణాలు పొందలేక తిరస్కారానికి గురవుతున్నాయని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డీసీసీ/డీయల్‌ఆర్‌సీ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామికంగా అభివృద్ధి సాధించడానికి ఔత్సాహికులు ముందుకు వస్తున్నప్పటికి బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా సరైన డీపీ ఆర్‌లు తయారు చేసి ఇవ్వకపోవడం వల్ల రుణాలు మంజూరు కావడం లేదని తెలియజేశారు. అందువల్ల బ్యాంకుల నుంచి తమ శిక్షణ పొందిన సిబ్బందిని ఒకరిని సహయకులుగా నియమిస్తే డీపీఆర్ తయారు చేయడంలో సహయపడి ఎక్కువ మందికి రుణాలు మంజూరయ్యే విధంగా తోడ్పాటు అందించినవారమవుతామన్నారు. బ్యాంకులు తమ వద్దకు రుణాలకై వచ్చే వారి పట్ల సానుకూలంగా స్పందించి తెలియని విషయాలపై అవగాహన కల్పించి ఉదారంగా రుణాలు అందించాలని కోరారు. సమావేశంలో ఆర్బీఐ ఎల్డీఓ వైభవ్ వ్యాస్, నాబార్డ్ డీడీయం షణ్ముఖ చారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిశోర్ పాండే, పీడీడీఆర్‌డీఓ నర్సింగ్‌రావు, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

# ఖైదీలు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ద్వారా న్యాయాన్ని పొందవచ్చు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు మరియు హైకోర్టు ఆదేశాలతో నూతనంగా నియమించిన చీఫ్ లీగల్ ఎయిడ్ డిపెన్స్ కౌన్సిల్ సభ్యులతో నాగర్‌కర్నూల్ సీనియర్ సివిల్ జడ్జి సబిత శుక్రవారం నాగర్‌కర్నూల్ జైలును సందర్శించి ఖైదీలతో వారి హక్కుల గురించి మాట్లాడారు. కారాగారంలోని ఖైదీలు ఏదైనా కేసులో బెయిల్ కోసం ధరఖాస్తు చేసేటప్పుడు వారి ఆర్థిక స్థితి మరియు అక్షరాస్యత ఆధారంగా వివక్ష చూపకూడదని మరియు పరిస్థితిని బట్టి కొన్ని కఠినమైన షరతులను సడలించడానికి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ సర్వీసెస్ సెల్ న్యాయవాదులు కృషి చేయాలని ఆమె తెలిపారు. జైలును సందర్శించి మౌళిక వసతులు, ఆరోగ్య సేవలు, అందిస్తున్న ఆహారం, వాష్ రూమ్‌లలో పరిశుభ్రతతో సహా వారి వసతి నాణ్యతను పరిశీలించారు. అక్కడ వండే ఆహార పదార్థాలను పరిశీలించారు. ఖైదీలతో వారి హక్కుల గురించి అవగాహన కల్పించారు. డీఎల్ఎస్ఏ అందిచే న్యాయవాది ద్వారా ప్రతి ఖైదీ న్యాయ సేవలను పొందేందుకు అర్హులని ఆమెకి తెలిపారు. అంతకు ముందు పట్టణంలోని సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న వసతులను ఆమె పరిశీలించారు. విద్యార్థులకు అందించే వసతులపై ఆమె అసంతృప్తిని వ్యక్తం చేశారు. సోమవారం వరకు మౌళిక వసతులను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ స్కీం ప్రధాన న్యాయవాది మధుసూదన్‌రావు, సహాయ న్యాయవాది శ్రీరామ్ ఆర్యన్, జైలర్ కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఖైదీలతో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జీ సబిత

# సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం

### - ఎంపీ పోతుగంటి రాములు

**అచ్చంపేట, ఫిబ్రవరి17 ప్రభాతవార్త:** పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునా తనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహయనిధి పేద ప్రజల పాలిటవరమని ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. అచ్చంపేట మండలం చెన్నారం గ్రామానికి చెంటిన వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందినది. చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకోగా రూ.2,50 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎంపీ రాములు బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణా లతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పలు వురు నాయ కులు తదితరులు ఉన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎంపీ రాములు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** అప్పుల బాధ భరించలేక మరణించిన పల్లమర్రి గ్రామం ముదిరాజ్ చంద్రయ్య కుటుంబానికి అండగా వారి భార్య పల్లవికి రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని జనసేన పార్టీ మెగా అభిమాన సంఘం నాయకుల తరపున బాధిత కుటుంబానికి అందజేసినట్లు జనసేన పార్టీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నాయకులు వనపర్తి కో ఆర్డినేటర్ ముకుంద నాయుడు తెలిపారు. బాధిత కుటుంబం మహబూబ్‌నగర్ జిల్లా, చిన్నచింతకుంట మండలం, పల్లమర్రి గ్రామానికి చెందిన దండు చంద్రయ్య ముదిరాజ్, పల్లవి దంపతులు వలస కూలీ చేస్తూ జీవనం సాగిస్తూ ఆర్థిక పరిస్థితులు బాగాలేక అనారోగ్యం బాగాలేక అప్పుల బాధ భరించలేక చంద్రయ్య పురుగుల మందు తాగి చనిపోయాడని ఆయనకు ఇద్దరు ఆడ పిల్లలు, ఒక మగపిల్లవాడు ఉన్నారని వారిక పొలం, ఇల్లు ఏమాత్రం లేకపోవడంతో అతని భార్య ప్రస్తుతం దిక్కుతోచని స్థితిలో బాధపడుతున్నట్లు ఈ విషయాన్ని తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గ నాయకులు శ్యాం, ఎల్లంపల్లి నాగరాజు కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందడుగు వేసి ఈ సహాయ కార్యక్రమాన్ని చేపట్టినందుకు సంఘటను వెలుగు చూపిన మిగతా సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకుని తక్షణమే సహయానికి ముందుకు వచ్చి సేవా కార్యక్రమంలో పాల్గొన్న మక్తల్ మెగా అభిమాన సంఘం నాయకులు ఎల్లంపల్లి నాగరాజు, హైదరాబాద్ రవి, జనసేన హనుమంతురెడ్డి, వనపర్తి జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా యూత్ సెక్రెటరీ బాలకృష్ణ, సురేష్ యాదవ్, ఉత్తేజ్, భద్రి, శివ, మల్లేష్, రాజు, చెన్నయ్యగౌడ్, ఎండి సోఫి, ఆంజనేయులు, హనుమంతు, ఆర్. కృష్ణ, చిన్న తదతరులు ఉన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న జనసేన పార్టీ మెగా అభిమాన సంఘం నాయకులు

# నిత్యాన్నదానానికి ఆర్థిక సహాయం

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** శుక్రవారం శివస్వాముల ఇరుముడి కార్యక్రమం చింతలహనుమాన్ దేవాలయం ఘనంగా జరిగింది. కార్యక్రమం సందర్భంగా శివదీక్ష సేవ సమితి విజ్ఞప్తి మేరకు నిత్యాన్నదాన కార్యక్రమానికి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి రూ. 50 వేల ఆర్థిక సహాయం ప్రకటించారు. టిడిపి అధ్యక్షులు నందిమల్ల అశోక్, రవియాదవ్, ఆవుల శ్రీను, కొత్త గొల్ల శంకర్ ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని గురు స్వాములను సన్మానించి స్వాముల యాత్రకు వీడ్కోలు పలికారు. రావుల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ శివదీక్షా సేవాసమితి ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టారని ఈ నిత్యాన్నదానానికి భవిష్యత్తులో కూడా తోడుగా ఉంటానని అన్నారు.ఆ పరమశివుడుఆశీస్సులతో శివస్వాముల యాత్ర క్షేమంగా దిగ్విజయంగా సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గురుస్వాములు ధర్మ య్య, శ్రీశైలం, పరశురాం, బాలు, పులెందర్, గురుస్వాములు పాల్గొన్నారు.



నిత్యాన్నదానానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

# బ్యాంక్, ఏటీఎం వద్ద సీసీ నిఘా పెంచాలి

### - మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ - బ్యాంక్ అధికారులతో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** బ్యాంకులు, ఏటీఎం సెంటర్ల వద్ద నాణ్యత గల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా పెంచాలని ఎస్పీ నరసింహ బ్యాంక్ అధికారులకు సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో బ్యాంక్ అధికారులతో ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత గల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు వాటిని పర్యవేక్షణ చేయాలని సూచించారు. బ్యాంకులు,ఏటీఎం సెంటర్ల వద్ద ఎవరైన అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. భద్రతా లోపాలను ఎప్పటికప్పుడు సరి చేయాలని సూచించారు. బ్యాంక్, ఏటీఎం సెంటర్ల వద్ద పోలీస్ భద్రత పెంచుతామని ఎస్పీ అధికారులకు తెలిపారు.కార్యక్రమంలో డీఎస్పీ మహేశ్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



బ్యాంక్ అధికారులతో సమావేశమైన ఎస్పీ నరసింహ

## రైతు సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**అయిజ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వెలసిన శ్రీశ్రీ తక్క వీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరుగుతున్న రైతు సంబరాల్లో శుక్రవారం ఎమ్మెల్యే అబ్రహం పాల్గొని బండలాగుడు పోటీలు ప్రారంభించారు. అంతకు ముందు దేవాలయ కమిటి, టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. మొదటగా శ్రీశ్రీ తిక్క వీరస్వామిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ యువజన నాయకులు విఎం అజయ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సంకాపురం రాముడు, వివిధ శాఖల ఛైర్మన్లు డైరెక్టర్లు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు అజయ్, అన్న సేవాదళం సభ్యులు పాల్గొన్నారు.



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

## ఘనంగా సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను రైతులతో కలిసి వనపర్తి మున్సిపాలిటీ ఛైర్మన్, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు గట్టు యాదవ్, మార్కెట్ ఛైర్మన్ పలుస రమేష్‌గౌడ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ డైరెక్టర్లు, బిఆర్ఎస్ నేతలు ఘనంగా నిర్వహించారు. 25 అడుగుల పొడవు, 60 అడుగుల వెడల్పుతో వేరుశనగ, ఉల్వలతో రూపొందించిన కెసిఆర్ చిత్రపటం వద్ద వందలాది మంది రైతుల సమక్షంలో కేక్‌ను కట్‌చేసి రైతులకు తినిపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో వనపర్తి జిల్లా అయిందని, వనపర్తికి కెసిఆర్ సహకారంతో మంత్రి నిరంజన్‌రెడ్డి తాగునీరు తేవడంతో ఈ ప్రాంతం సస్యశ్యామలం అయందని, రైతులు రెండు,మూడు పంటలు సాగుచేస్తూ ఇప్పుడిప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారని, కెసిఆర్ నిండు నూరేళ్లు జీవించి తెలంగాణ లాగే దేశం ఎదుగుదలలో ప్రముఖపాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

**పాన్‌గల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమనేత, ప్రత్యేక రాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. మండల కేంద్రంలో రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ వెంకటయ్య నాయుడు, జిల్లా ఎస్టీసెల్ నాయకులు చంద్రశేఖర్ నాయక్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి,వెంకటయ్యయాదవ్, నగేష్‌నాయుడు, ఎంపిటిసి సుబ్బయ్య యాదవ్, టిఆర్ఎస్ నాయకులు నవీన్‌రెడ్డి, హాలీం, మల్లేష్, తిరుపతయ్యతోపాటు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**జడ్చర్ల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** సీఎం కెసిఆర్ జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం జడ్చర్ల పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో స్థానిక మున్సిపల్ ఛైర్ పర్సన్ లక్ష్మి, కౌన్సిలర్‌లు అందరు కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసు పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ కోడ్గల్ యాదయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు దేశవాళీ సతీష్‌కుమార్, లత, చైతన్య, కోనేటి పుష్పలత, రమేష్, వ్యవసాయ మార్కెట్ మాజీ ఛైర్మన్ పిట్టల మురళీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దోరెపల్లి రవిందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో మార్కెట్ ఛైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్‌చైర్మన్, డైరెక్టర్లు, వెంకటేశ్వరరెడ్డి, రంగభాను పాల్గొన్నారు.

## శివస్వాముల ఇరుముడి కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్

**కల్వకుర్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం ఎల్లికల్, గుండూర్ గ్రామాల్లో శివస్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. శివస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి శివస్వాములు సంకీర్తనలు, భజనలతో ఆలయ పరిసర ప్రాంత మారుమోగింది. శివస్వాముల ఇరుముడి కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి హజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని శివస్వాములు చేపట్టిన భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాలధారులకు పండితులు ఇరుముడి ఘటాన్ని చేపట్టగా శ్రీశైల పుణ్యక్షేత్రానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కర ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. అనంతరం ఎల్లికల్ జెడ్పీ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో గుండూర్ సర్పంచ్ కిష్టారెడ్డి, ఎల్లికల్ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, గోరటి వెంకటయ్య, సింగిల్‌విండో సీఈఓ వెంకట్‌రెడ్డి, గురుస్వామి వెంకటయ్య, భీరప్ప, మల్లయ్య, బ్రహ్మం, పాలాది శివకృష్ణ, సాయి, ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు, ఆవ గణేష్, హసన్, షఫీ, గ్రామస్తులు ఉన్నారు.

## ముస్లిం మైనార్టీల నిరసన

**అమరచింత, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** పట్టణంలో శుక్రవారం నమాజు తర్వాత ముస్లిం మైనార్టీలు పట్టణ జామియా మస్జీద్ కమిటి ఆధ్వర్యంలో జామియా మజీద్‌కు సంబంధించిన సర్వే నంబర్ 6లో రెండు ఎకరాల 15 గుంటల మజీదు పక్కల గల పట్టా భూమిన వక్ఫ్ బోర్డులో రెవెన్యూ అధికారులు మార్చినందుకు తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జామియా మజీద్ పట్టా భూమి మాజీ అధ్యక్షులు హనీఫ్‌ఖాన్ పేరు మీద రిజిస్ట్రేషన్ అయి ఉన్నదని తెలిపారు. రైతుబంధు డబ్బులు కూడా ఖాతాలో పడుతున్నాయని తెలిపారు. వక్ఫ్ బోర్డు రాష్ట్ర జిల్లా అధికారులు ఈ పట్టా భూమి వక్ఫ్ బోర్డు పరిధలో లేదు అని ఎన్నోసార్లు ధృవీకరించిన ఇక్కడి రెవెన్యూ అధికారుల తప్పిదం వల్ల మజీదు పట్టా భూమి వక్ఫ్ బోర్డులో కలిపారని తెలిపారు. వక్ఫ్ బోర్డులో కలిపిన జామియా మజీద్ భూమిని పట్టా భూమిగా మార్చాలని తహసిల్దార్ కార్యాలయం ముందు ముస్లిం మైనార్టీలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమరచింత తహసిల్దార్ చాంద్‌పాషాకు వినతి పత్రం సమర్పించారు. భూమి సమస్యలు పరిష్కారం కాకుంటే ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో దశల వారి నిరాహార దీక్షలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పట్టణ జామియా మజీద్ కమిటి సభ్యులు రఫీ, ఖాజా, తౌఫిక్, కాసిం, పాషా, మన్నాన్, అల్తాఫ్, ఆబిద్, అక్బర్, సద్దాం, షాలేమియా, మైనద్దిన్, మన్సూర్, ఖురేషి మొహ్మద్, ఖాదర్, యూనుస్, షబ్బీర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.